Registered No. HSE/49. [Price : **Rs.1.00** Paise

RIGHT TO INFORMATION

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 49] AMARAVATI, MONDAY, 16th DECEMBER, 2019.**

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 16th December, 2019.

## L.A. BILL No. 49 of 2019

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH TAX ON PROFESSIONS, TRADES, CALLINGS AND EMPLOYMENTS ACT, 1987.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventieth year of the Republic of India as follows,-

Short title and commencement.

1. (1) This Act may be called the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Act, 2019.

(2) It shall be deemed to have come in to force with effect on and from the 1st July,2017.

Amendment of the First Schedule

2. In the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments Act, 1987, in the First Schedule, in the Table,-

Act No. 22 of 1987.

(i) in column (2), against SI No.8, after the expression, "APVAT" the expression, "and Andhra Pradesh Goods and Services Tax Act,2017 (APGST)" and after the expression, "APVAT Act, 2005" the expression, "and Andhra Pradesh Goods and Services Tax Act,2017 (APGST Act)" shall be inserted;

(ii) in column (2), against Sl No.20 after the expression, "APVAT Act,2005" the expression, "and Andhra Pradesh Goods and Services Tax Act,2017 (APGST Act)" shall be inserted.

## STATEMENT OF OBJECTS AND REASONS

It is submitted that the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments Act, 1987 was introduced in the State of Andhra Pradesh with effect from 15.06.1987 to levy and collect Profession Tax. The amounts of Profession Tax payable by different categories of professionals are enumerated in the First Schedule appended to the said Act. As per Entry 8 of the First Schedule of the said Act, the dealers registered under AP VAT Act are liable to pay a tax of Rs.1250/- per annum if their annual turnover is between Rs.10 Lakhs to 50 Lakhs and Rs.2500/- per annum, if the turnover is above Rs.50 Lakhs. The dealers with annual turnover below Rs. 10 Lakhs are exempt from tax. Further, as per Entry 20 of the First Schedule of the said Act all companies registered under the Companies Act, 1956, though not registered under A.P. VAT Act are liable to pay Rs.2500/- per annum, if the turnover of the company is Rs. 10 Lakhs and above.

After introduction of Goods and Services tax with effect from 01.07.2017 by enacting the Andhra Pradesh Goods and Services Tax Act, 2017, all the dealers registered under A.P VAT Act have migrated to the Andhra Pradesh Goods and Services Tax Act, 2017. In order to facilitate collection of profession tax from these migrated dealers and also from the dealers to be newly registered under the Andhra Pradesh Goods and Services Tax Act, 2017, it is needed to amend the First Schedule of the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments Act, 1987.

Accordingly, the Government have decided to amend the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments Act, 1987 suitably.

This Bill seeks to give effect to above decision.

**KALATHUR NARAYANA SWAMY**
DEPUTY CHIEF MINISTER
(EXCISE & PROHIBITION AND COMMERCIAL TAXES)

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2019, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**KALATHUR NARAYANA SWAMY**
DEPUTY CHIEF MINISTER
(EXCISE & PROHIBITION AND COMMERCIAL TAXES)

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature (I/c.)

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2019, డిసెంబర్, 16వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2019లోని 49వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు మరియు ఉద్యోగములపై పన్ను విధింపు చట్టము, 1987ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు మరియు ఉద్యోగములపై పన్ను విధింపు (సవరణ) చట్టము, 2019 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, 2017 జూలై 1వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

మొదటి అనుసూచికి సవరణ. 1987లోని 22వ చట్టము.

2. ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు మరియు ఉద్యోగములపై పన్ను విధింపు చట్టము, 1987 యొక్క మొదటి అనుసూచిలో గల పట్టికలోని,-

(i) వరుస సంఖ్య 8కి ఎదురుగా గడి (2)లోని "ఏపీవ్యాట్" అను పదబంధము తరువాత "మరియు ఆంధ్రప్రదేశ్ వస్తువులు మరియు సేవల పన్ను చట్టము, 2017 (ఏపీజీఎస్టీ)" అను పదబంధమును మరియు "ఏపీవ్యాట్ చట్టము, 2005" అను పదబంధము తరువాత "మరియు ఆంధ్రప్రదేశ్ వస్తువులు మరియు సేవల పన్ను చట్టము, 2017 (ఏపీజీఎస్టీ చట్టము)" అను పదబంధమును చొప్పించవలెను;

(ii) గడి (2)లోని వరుస సంఖ్య 20కి ఎదురుగా "ఏపీవ్యాట్ చట్టము, 2005" అను పదబంధము తరువాత "మరియు ఆంధ్రప్రదేశ్ వస్తువులు మరియు సేవల పన్ను చట్టము, 2017 (ఏపీజీఎస్టీ చట్టము)" అను పదబంధమును చొప్పించవలెను.

## ఉద్దేశాలు-కారణాలు

వృత్తి పన్నును విధించి, వసూలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో 15-06-1987 నుండి వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు మరియు ఉద్యోగములపై ఆంధ్రప్రదేశ్ పన్ను విధింపు చట్టము, 1987ను ప్రవేశపెట్టడమయినదని తెలియజేయడమైనది. వివిధ కేటగిరీల వృత్తులవారు చెల్లించే వృత్తి పన్ను మొత్తాలను సదరు చట్టమునకు జతపరచబడిన మొదటి అనుసూచిలో పేర్కొనడం జరిగింది. సదరు చట్టములోని మొదటి అనుసూచిలోగల 8వ నమోదు ప్రకారము, ఆంధ్రప్రదేశ్ వ్యాట్ చట్టము క్రింద నమోదు చేసుకోబడిన డీలర్లు వారి యొక్క వార్షిక టర్నోవరు రూ.10 లక్షల నుండి 50 లక్షల మధ్య ఉన్నట్లయితే సంవత్సరానికి రూ.1250/-లు టర్నోవరు రూ.50 లక్షలకు మించినట్లయితే సంవత్సరానికి రూ.2500/-ల పన్ను చెల్లించవలసి ఉంటుంది. రూ.10 లక్షలకు తక్కువ వార్షిక టర్నోవరు గలిగిన డీలర్లను పన్ను నుంచి మినహాయించడం జరిగింది. అంతేకాక, సదరు చట్టములోని మొదటి అనుసూచిలోగల 20వ నమోదు ప్రకారము, ఆంధ్రప్రదేశ్ వ్యాట్ చట్టం క్రింద రిజిస్టర్ కానప్పటికి కంపెనీల చట్టము, 1956, క్రింద రిజిస్టరైన అన్ని కంపెనీలు, వాటి వార్షిక టర్నోవరు రూ.10 లక్షలు మరియు అంతకు మించి ఉన్నట్లయితే సంవత్సరానికి రూ.2500/-ల పన్ను చెల్లించవలసి ఉంటుంది.

ఆంధ్రప్రదేశ్ వస్తువులు మరియు సేవల పన్ను చట్టము, 2017ను చేయుట ద్వారా, 01-07-2017 నుండి వస్తువులు మరియు సేవల పన్నును ప్రవేశపెట్టిన తరువాత ఆంధ్రప్రదేశ్ వ్యాట్ చట్టం క్రింద రిజిస్టరు చేసుకున్న డీలర్లు అందరు, ఆంధ్రప్రదేశ్ వస్తువులు మరియు సేవల పన్ను చట్టము, 2017 క్రిందికి రావడము జరిగింది. అట్టి ఈ డీలర్ల నుండి మరియు ఆంధ్రప్రదేశ్ వస్తువులు మరియు సేవల పన్ను చట్టము, 2017 క్రింద కొత్తగా నమోదుచేసుకున్న డీలర్ల నుండి కూడా వృత్తి పన్ను వసూలుకు వీలుకల్పించే క్రమంలో, వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు మరియు ఉద్యోగములపై ఆంధ్రప్రదేశ్ పన్ను విధింపు చట్టము, 1987లోని మొదటి అనుసూచిని సవరించవలసిన అవసరము ఏర్పడింది.

తదనుసారముగా, వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు మరియు ఉద్యోగములపై ఆంధ్రప్రదేశ్ పన్ను విధింపు చట్టము, 1987ను తగురీతిగా సవరించడానికి ప్రభుత్వము నిర్ణయించింది.

ఈ బిల్లు, పై నిర్ణయమును అమలుపరచుటకు ఉద్దేశిస్తున్నది.

**కళత్తూరు నారాయణస్వామి**
ఉప ముఖ్యమంత్రి
ఆబ్కారీ & మద్యనిషేధ మరియు వాణిజ్య పన్నులు

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు మరియు ఉద్యోగములపై పన్ను విధింపు (సవరణ) బిల్లు, 2019ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**కళత్తూరు నారాయణస్వామి**
ఉప ముఖ్యమంత్రి
ఆబ్కారీ & మద్యనిషేధ మరియు వాణిజ్య పన్నులు

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.